పార్కు స్థలాల కబ్జాను అడ్డుకోవాలి

బండ్లగూడ, మార్చి 1: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవానీ కాలనీలో పార్కు స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ సహకారంతో శనివారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ కాలనీలో పార్కులు కమ్యూనిటీహాల్ వాటర్ ట్యాంక్ వంటి కోసం నాడు వెంచర్ చేసిన వ్యక్తి వదిలేయడం జరిగిందన్నారు. కాగా ఇటీవల ఓ వ్యక్తి పార్కు స్థలాన్నికి నకిలీ డాక్యుమెంట్ సృష్టించి అమ్మివేశారు. దీంతో తమ కాలనీకి పార్కు స్థలం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు ఫోన్ ద్వారా స్థలాన్ని పరిశీలించి కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు.

ఎల్‌వోసీలు అందజేత

అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులకు సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అందజేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ బసవతారకం నగర్ బస్తీకి చెందిన ఒర్సు లక్ష్మమ్మ చికిత్స కోసం రూ.2లక్షల ఎల్‌వోసీ పత్రం, ఖైరతాబాద్ డివిజన్ గాంధీతాతానగర్ బస్తీకి చెందిన రమేష్ అనే వ్యక్తి మూత్రపిండాల వ్యాధి చికిత్స కోసం రూ. 5లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత మామిడి నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు. -బంజారాహిల్స్,మార్చి 1

నాణ్యమైన విద్య అందించాలి

నూతన ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల్లో డిప్యూటీ డీఈఓ శామ్యూల్ రాజ్

జూబ్లీహిల్స్, మార్చి1: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఖైరతాబాద్ జోన్ ఉప విద్యాధికారి శామ్యూల్ రాజ్ పేర్కొన్నారు. ఇటీవల ఎన్జీటీలుగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులకు యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తరగతుల డైరక్టర్ పీ.పరమేశ్వర మ్మతో కలిసి మాట్లాడారు.

కొత్తగా ఎంపికైన సెకండరీ గ్రేడ్ టీచర్లు విద్యా బోధన ఎలా చేయాలి.. ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శవతంగా ఎలా ఉండాలి.. నిబద్ధతతో ఎలా పని చేయాలి వంటి మౌలిక అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో అందిస్తున్న ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్ ఎల్ ఎన్) బోధన పద్ధతులు, సృజనాత్మకత విద్యను అందించడంలో

నూతన ఎన్‌జీటీ ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ తరగతుల్లో ఎలా బోధించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఈఓ శామ్యూల్ రాజ్, డైరెక్టర్ పరమేశ్వరమ్మ

నైపుణ్యం, మెదడులో నాటుకు పోయేలా బోధన అందించడంలో మెళకువలను వారు వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఖైరతాబాద్ 1,2.. షేక్‌పేట్, ఆసిఫ్‌నగర్ 1,2.. గోల్కొండ, అంబర్‌పేట్, హిమాయత్‌నగర్ మండలాలకు చెందిన 156 మంది నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి1: అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీశంకర్ సూచించారు. డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ సిరిమల్లెనగర్ కాలనీ ఫేస్–2లో శనివారం రూ. 23 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. దశల వారీగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. డ్రైనేజీ, రోడ్డు పనులు పూర్తైన వెంటనే స్తంభాలకు వీధి లైట్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, రాజు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

మణికొండ మార్చి 1 : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ, పాషా కాలనీలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కాగా శనివారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ వస్తుర్ నరేందర్, మైనార్టీ విభాగం నాయకులు బషీర్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి తక్షణ సహాయం నిమిత్తం 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యుదాఘాతంతో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం తమను కలసివేసిందని ఆయన అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు తోపాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం కూడా తక్షణమే అందించే విధంగా చర్యలు చేపడతానన్నారు. వేసవికాలంలో విద్యుత్ సరఫరా విషయంలో కుటుంబాలు కూడా అవగాహనతో ఉండాలని ఆయన సూచించారు.

4 నుంచి కళాకారుల రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం

హిమాయత్ నగర్ లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లె నరసింహ

హిమాయత్ నగర్: రాష్ట్రంలోని కళాకారులు నైపు ణ్యాలను పెంచుకునేందుకు ఈ నెల 4 నుంచి 6 వరకు మంచి ర్యాలలో రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ తెలి పారు. శనివారం హిమాయత్ నగర్ లోని ఎస్ ఎన్ రెడ్డి భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్య వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక రంగ సమస్యలు, పరిష్కార మార్గాలు– ప్రజా సమస్యలపై పాటలు, నాటికలు కళారూపాలు అనే అంశాలపై కళారంగంలో అనుభవం ఉన్న వారిచే శిక్షణ ఇవ్వడం జరుగు తుందని తెలి పారు.ఈ సమావేశంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర నేతలు కె. లక్ష్మీ నారాయణ, కె.ఉప్పలయ్య, వి.కొండలరావు, చంద్రశేఖర్, పి.నళిని, ఆరేల్లి రవి పాల్గొన్నారు.

SRI SAI GANAPATHI RICE DEPOT
Telangana Sona - 1 Bag
(RNR 15048 (Low GI) 26 Kgs
Toor Dall - 1Kg
Sugar - 1Kg
Chakki Atta - 1Kg
Sunflower Oil - 1ltr
13th Anniversary Offer
for Rs. 1650/-
Contact Nos:
040-23540203 / 8686040203
9348123654 / 9348123251
8-3-228, Shop Nos:3C& 3D, Srinivasa Village Complex, Sunder Bagh, Opp. Metro Piller No. C1513, Yousufguda, Hyderabad - 500 045

రైస్ పుల్లింగ్ యంత్రం పేరుతో టోకరా

అధిక లాభాలు వస్తాయంటూ బురిడి పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

ఖైరతాబాద్, మార్చి 1 : ప్రజల మూఢనమ్మకాలను పెట్టుబడిగా పెట్టి అందినంత దోచుకుంటున్నారు. అదే కోవలో ఓ వ్యక్తి రైస్ పుల్లింగ్ యంత్రం పెట్టుకుంటే భారీగా లాభాలు వస్తాయని, వ్యాపారాభివృద్ధి జరుగుతుందని నమ్మించి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని బురిడి కొట్టించాడు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.... బంజారాహిల్స్‌కు చెందిన వెంకట రమణకు అమీర్‌పేటలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉంది. గతేడాది నవంబర్లో పబ్బతి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ కార్యాలయానికి వచ్చి పరిచయం చేసుకున్నాడు. తన వద్ద రైస్ పుల్లింగ్ యంత్రం ఉందని, అది ధాన్యాన్ని ఆకర్షిస్తుందని, అధిక లాభాలు, వ్యాపారాభివృద్ధి చేస్తుందని నమ్మించాడు. ఎలాగోలా అతడిని ఒప్పించి ఈ ఏడాది జనవరి 29న రూ.24లక్షలకు బేరం పెట్టగా, బాధితుడు వెంకటరమణ ఆన్‌లైన్లో చెల్లించడంతో పాటు అతడి వద్ద చెక్కులను సైతం తీసుకున్నాడు. ఇటీవల చెక్ బౌన్స్ కావడంతో పాటు యంత్రం వల్ల ఎలాంటి ప్రయోజనం కనిపించకపోవడంతో తాను మోసపోయాయని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

8న మహిళా పోరాట దినంగా పాటించాలి

హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జ్యోతి తదితరులు

హిమాయత్‌నగర్ , మార్చి1: దేశంలోని మహిళలు తమ హక్కులు, ఆర్థిక స్వావలంబన,సాధికారత కోసం బలమైన పోరాటాలు కొనసాగించాలని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జి. జ్యోతి, నగర కార్యదర్శి ఎస్. సత్య, వికారాబాద్ జిల్లా కార్యదర్శి అలివేలు పిలుపు నిచ్చారు.ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళా పోరాట దినంగా పాటిస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శనివారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఆ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మహిళల హక్కులపై గతంలో ఎన్నడూ లేనంతగా దాడులు జరుగుతున్నాయని, కుల, వర్గ మత వివక్షతను కేంద్రం పెంచి పోస్తుందని ఆరోపించారు. మహిళలను అవమానిస్తూ సామ్రాజ్య వాదులకు ప్రయోజనం చేకూర్చేందుకు హైదరాబాద్ లో మే 7నుంచి 31 వరకు నిర్వహించే 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం నాయ కురాలు బి.విజయ, కె. భాగ్య, వి.శ్రీదేవి పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లించండి..

జూబ్లీహిల్స్, మార్చి 1: ఆస్తిపన్ను సకాలంలో చెల్లించి అభివృద్ధికి బాటలు వేయాలని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా కోరారు. శనివారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఆస్తిపన్ను పరిష్కార వేదిక నిర్వహించారు. ఆస్తిపన్ను వివాదాలను మార్చి 31 వరకు ప్రతి శనివారం నిర్వహించే వేదికలో పరిష్కరించుకోవాలని కోరారు. ఫిబ్రవరి 28 తో ముగిసిన మలి విడత

ఆస్తిపన్ను దరఖాస్తులను పరిశీలిస్తున్న డీ సీ జాకియా సుల్తానా

సమగ్ర కుటుంబ సర్వేకు 165 దరఖాస్తులు వచ్చాయని డీసీ జాకియా సుల్తా నా తెలిపారు. మలి విడత లో అందిన దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్లు డీసీ తెలిపారు.

శంషాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

శంషాబాద్ రూరల్, మార్చి 1 : శంషాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ విధానాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించినట్లు జిల్లా రిజిస్ట్రార్ సంతోష్‌రెడ్డి తెలిపారు. శనివారం శంషాబాద్ పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ విధానాన్ని రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ టింకుల్ జాన్, ఐజీ బుద్ధజ్యోతిలు పరిశీలించి అధికారులతో పాటు డాక్యుమెంట్ రైటర్లకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం జిల్లా రిజిస్ట్రార్ సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ ..సోమవారం నుంచి ఆగస్టు 2020 నాటికి ప్లాట్లుగా మారిన వాటిని రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వ కల్పించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని అధికారులకు సిబ్బంది సులభంగా రిజిస్ట్రేషన్ చేసే విధంగా వివరించినట్లు చెప్పారు. మార్చి 31 వరకు అవకాశం ఉంటుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పౌరులు హక్కులను తెలుసుకోవాలి

ఎర్రగడ్డ, మార్చి 1: సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కలగలిస్తే ఎంతో ప్రగతిని సాధించవచ్చని వక్తలు పేర్కొన్నారు. బోరబండ డివిజన్ వీకర్ సెక్షన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఖైరతాబాద్ మండల డిప్యూటీ తహసీల్దార్ కిశోర్ కుమార్, ఆర్ఐ రాజిరెడ్డి, బోరబండ పీఎస్ డీఐ భూపాల్ గౌడ్ తదితరులు హాజరై స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి



బోరబండలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ కిశోర్‌కుమార్ తదితరులు

ఒక్కరూ భారత పౌరులుగా తమ హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో కృష్ణమోహన్, శంకర్ పాల్గొన్నారు.

హోటల్ షాన్ బాగ్‌లో అగ్నిప్రమాదం

ఖైరతాబాద్, మార్చి 1: పంజాగుట్ట లోని హోటల్ షాన్‌బాగ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. హోటల్ షాన్ బాగ్‌లోని తందూరి కోసం ఏర్పాటు చేసిన పొయ్యి వద్ద వంట చేస్తుండగా మంటలు ఎగిసిపడ్డాయి. సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పి వేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదని తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

శంషాబాద్ రూరల్, మార్చి 1 : వ్యక్తి అదృశ్యమైన ఘటన శనివారం శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాలమాకుల గ్రామానికి చెందిన కటుకూరి భిక్షపతి (74) ఇటీవల అతడికి కోడలు స్వప్నతో గొడవ జరిగింది. అది మనసులో పెట్టుకొని శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిన ఆయన తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఫలితం లేక పోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

కటుకూరి భిక్షపతి (ఫైల్)

విద్యార్థులకు భవానీ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న భవానీ చారిటబుల్ ట్రస్టు

బండ్లగూడ: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని భవానీ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ మైలవరపు భవానీ పేర్కొన్నారు. ఆమె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం పరిధిలోని ఇబ్రహీం పల్లి లో మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతి దేవి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం

పుట్టినరోజు వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

మణికొండ, మార్చి 1 : రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని మణికొండ నార్సింగి మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా మున్సిపాలిటీలలో వేర్వేరేగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఏర్పుల శ్రీకాంత్, ఉపేందర్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, రామ్ సుబ్బారెడ్డి, బుద్దోలు బాబు, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, సుమనళిని, భాను చందర్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, రేఖ, శ్రీనివాస చారి, బాలాజీ, భాస్కర్ గౌడ్, రమణ మూర్తి, కేశవ రెడ్డి, ప్రవీణ్, బిట్లుగు రాజు, తిరుపతి, హుసన్, శివ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయ ప్రకాశ్ తదితరులు

నార్సింగ్ నుంచి శంషాబాద్‌కు..బీఆర్ఎస్ నాయకులు

నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు కే విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది నాయకులు కార్యకర్తలు కలిసి శంషాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గజమాలతో పార్టీ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డిని సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు

బండ్లగూడ: రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలను శంషాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయ ప్రకాశ్ పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ధర్మారెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు, రాజేంద్రనగర్ మాజీ డివిజన్ అధ్యక్షుడు తలారి శ్రీశైలం, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, దుర్గేష్, వల్లూరి నాగేష్, విజయ్, హనుమాన్ తదితరులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలో..

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శంషాబాద్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి నియోజక వర్గంలోని శాస్త్రీపురం బీఆర్ఎస్ అధ్యక్షులు ముఖ్రమ్ ఖాన్, మహమ్మద్ పటేల్, నాయకులు ఇప్రాస్, అఫీజ్,జాఫర్,సునిల్, కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పూల బొకేలతో..

మైలార్‌దేవ్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. జననేత పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేలు అందజేసి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్‌రెడ్డి, డి.రమేష్‌ముదిరాజ్, జె.చిత్తారి, పచ్చ శ్రీనివాసులు, మహేందర్‌ముదిరాజ్, మన్నె శివకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలో..

శంషాబాద్ రూరల్: బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పి. కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు శంషాబాద్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తలసేమియ బాధితుల కోసం బీఆర్ఎస్ నాయకులు అభిమానుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కార్తీక్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ సతీష్, మండల అధ్యక్షుడు మోహన్ రావు, నాయకులు మంచర్ల శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, చిన్నగండు రాజేందర్,చక్రధర్‌రెడ్డి, గుండి చరణ్, మహేష్,రాజునాయక్, అశోక్, కొన్న మొల్ల శ్రీనివాస్,దీపమల్లేష్, సత్యనారాయణగౌడ్,నాగేష్‌నాయక్, సురేష్‌ముదిరాజ్,వెంకటేశ్ ముదిరాజ్, బాలరాజుగౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్,మార్చి 1: గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. యూసుఫ్‌గూడ సమీపంలోని ఎల్ఎన్‌నగర్‌లో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారన్న సమాచారం మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు శుక్రవారం రాత్రి 11గంటల ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఎల్ఎన్‌నగర్‌కు చెందిన వ్యాపారి మహ్మద్ అక్రమ్ అహ్మద్(33), కార్మికనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ రహీమ్ అలియాస్ దమ్ బాబా(27), యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్‌కు చెందిన హోటల్ ఉద్యోగి మహ్మద్ మజర్ అలియాస్ మజ్జు(33) అనే వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. వారిపై ఎన్‌డీపీఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తల్లీకూతురు అదృశ్యం

అఖిల (ఫైల్)

శంషాబాద్ రూరల్, మార్చి 1 : తల్లీ కూతురు అదృశ్యమైన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దషాపూర్ గ్రామానికి చెందిన అఖిల(24) తన అత్తతో తరచూ గొడవపడుతుండేది. ఫిబ్రవరి 27న మరోసారి అత్తాకోడ